14CTR1:14CTR1.qxd 9/13/2026 11:00 PM Page 1



తిరుపతి - చిత్తూరు
30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## కాణిపాకంలో పందిరి కొయ్యకు ప్రత్యేకపూజలు

కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 15న మంగళవారం జరుగనున్న ధ్వజారోహణం కార్యక్రమంకు పందిరి వేయడానికి పందిరి కొయ్యకు ఆలయ ఈఓ పెంచల కిషోర్ చేతుల మీదుగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయంలో బంగారు ధ్వజస్థంభం వద్ద ధ్వజారోహణ కార్యక్రమం జరుగనుంది. ఈమేరకు పందిరి వేయడానికి కొయ్యకు ప్రత్యేకపూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు, ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి, అర్చకులు, వేంపండితులు తదితరులు

# గణపయ్య బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం



### -వేకువ జామున 4 గంటల నుండే దర్శనం
### -నేడు స్వామివారికి మంత్రి పట్టు వస్త్రాల సమర్పణ





కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం సర్వం సన్నద్ధమైంది. కాణిపాకం దేవస్థానంలో సోమవారం నుండి అక్టోబర్ 4 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈమేరకు ఉత్సవాలను గతంలో వలె అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా ఆన్వేటి మండపం,సుపథమండపంలలో రంగవల్లికలను అందంగా తీర్చిదిద్దారు. ఉత్సవాల సందర్భంగా భక్తులందరికి త్వరితగతిన దర్శనం కల్పించేందుకు వీలుగా సామాన్య భక్తులతో పాటు విఐపీలకు, చంటిబిడ్డల తల్లులకు, వికలాంగులకు, ఉభయదారులకు ఆలయం వద్ద వేర్వేరుగా ప్రత్యేక క్యూలైన్లను సిద్ధం చేశారు. ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులందరికి స్వామివారి ప్రసాదాలు అందించేందుకు కావలసిన లడ్డూ, ప్రసాదాలను సిద్ధం చేసి వుంచారు. వినాయక చవితి సందర్భంగా ఉభయదారులచే శనివారం వేకువజామున స్వామివారికి ప్రత్యేకఅభిషేకం అనంతరం 4 గంటల నుండి భక్తులకు ఆలయంలో స్వామివారి దర్శనం కల్పించనున్నారు. దేవస్థానంలో గతంలో వలె బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవస్థానం ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌ల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఇదిలా వుండగా వినాయచవితి సందర్భంగా స్వామివారికి ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి రాంనారాయణరెడ్డి పట్టువస్త్రాలను సమర్పించనున్నారు.

### సర్వాంగ సుందరంగా అలంకరణ

బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయంను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించడంతో పాటు వివిధ రకాల విదేశీ, స్వదేశీ జాతీ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. నూతన ఆలయంతో పాటు ప్రధాన ఆలయంలోని అన్వేటి మండపం, సుపథమండపంలను పుష్పాలు, అరటి చెట్లు మామిడి తోరణాలతో అలంకరించారు.

### ఏర్పాట్లను పరిశీలించిన ఛైర్మన్, ఈఓలు

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద చేపట్టిన ఏర్పాట్లును ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా లట్టూపోటులో సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే ప్రధాన ఆలయంలో ధ్వజస్థంభం వద్ద పందిరి కొయ్యకు ప్రత్యేకపూజలు చేసి కొయ్యను ప్రతిష్టించారు.

తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు

# నేడు 'అంకురార్పణ'తో తొలిఘట్టం!

### రేపు ధ్వజారోహణం,
### తిరుమలకు పట్టువస్త్రాలతో సిఎం చంద్రబాబు





ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన నాటినుండి స్వయంగా బ్రహ్మదేవుడు నిర్వహించే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఏడుకొండలు సిద్దమయ్యాయి. అంగరంగవైభవంగా తొమ్మిది రోజుల బాటు జరిగే బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా సోమవారం (నేడు)రాత్రి "అంకురార్పణ" కార్యక్రమం వేదోక్తంగా చేపట్టనున్నారు. ఆలయానికి నైరుతివైపు ఉన్న వసంతోత్సవ మండపంలో స్వామివారి సర్వసేనాధిపతి విశ్వక్సేనులవారి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పుట్టమన్నుసేకరించి దాంతో నవధాన్యాలు మొలకెత్తించే కార్యక్రమం శ్రీకారం చుడతారు. ఆ తరువాత శ్రీవేంకటేశ్వరుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి ఉత్సవర్లతో బాటు అనంత,గరుడ,చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరాలు తిరుచ్చిలో నాలుగుమాఢవీధులప్రదక్షిణగా ఆలయానికి వేంచేపుచేస్తారు. రేపు సాయంత్రం మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఈ గరుడపటం ధ్వజారోహణంతో వెంకన్న బ్రహ్మోత్సవ వాహనసేవలు మొదలవుతాయి. మంగళవారం రాత్రికి రాష్ట్రప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తున్నారు. తొలివాహనంగా మంగళవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమల ఆలయంలో జరిగే సుప్రభాతం మినహా మిగిలిన తోమాల,అర్చన ,కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలుతోబాటు తొమ్మిది రోజులు అన్ని ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దుచేశారు. పూర్తిగా సర్వదర్శనంలో మాత్రమే భక్తులకు దర్శనం కల్పిస్తారు.

ముఖ్యమంత్రి పర్యటనకు

# పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు



రేణిగుంట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 15, 16 తేదీల్లో తిరుమల పర్యటనకు రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లలో చిన్నపాటి లోపానికీ తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.రేణిగుంట విమానాశ్రయంలో ఆదివారం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ముందస్తు భద్రతా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, సంయుక్త కలెక్టర్ ఆర్. గోవిందరావు, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రతి ప్రాంతంలో విధులు కేటాయించిన అధికారులు పూర్తి బాధ్యతతో, అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడుతో కలిసి విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సమావేశంలో తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, రేణిగుంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్, అదనపు ఎస్పీలు రవిమనోహర్ ఆచారి, శ్రీనివాసరావు, శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్, రహదారులు భవనాల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ రాజానాయక్, జిల్లా రవాణా అధికారి మురళీమోహన్, విమానాశ్రయ అధికారి భూమినాథన్, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో

# విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత

### ఎస్పీ బొడ్డు హేమంత్
### అక్రమ గ్రానైట్..చట్టవ్యతిరేక కార్యకలాపాలపై గట్టి నిఘా !!



కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

కుప్పం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌కు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని కుప్పం ఎస్పీ బొడ్డు హేమంత్ పేర్కొన్నారు. ఆదివారం ఎస్‌డిపిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. కుప్పం ప్రాంతం కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల్లో ఉండడంతో ఇక్కడ ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే వారిపై దృష్టి సారించి పటిష్టమైన నిబంధనలు అమలు చేస్తామన్నారు. కుప్పం పారిశ్రామికవాడగా మారుతోందని అక్కడ సైతం శాంతిభద్రతల అంశంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. డివిజన్ పరిధిలో నేరాల అదుపుకు పోలీస్ పెట్రోలింగ్ పెంచడంతో పాటు డ్రోన్ టెక్నాలజీని మరింత విరివిగా వినియోగిస్తామన్నారు. బహిరంగంగా మద్యం సేవించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తుపదార్థాల వాడితే ర్యాండమైజ్ టెస్టింగ్‌లు చేపడ్తామన్నారు. నియోజకవర్గంలో అక్రమంగా గ్రానైట్ తరలింపు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఏదేని సమస్యలు ఉంటే 112కు లేదా 1972 ఈగల్ టీమ్‌కు సమాచారం అందించవచ్చన్నారు. వినాయక చవితి సందర్భంగా మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్ అనుమతులు పొందాలన్నారు. కుప్పంలో ఇప్పటివరకు 412మండపాలకు దరఖాస్తులు వచ్చాయన్నారు. నిర్వాహకులు తమకు వచ్చే క్యూఆర్‌కోడ్ కాపీని మండపం వద్ద ప్రదర్శించాలన్నారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు అనుభవజ్ఞులైన వాలంటీర్లను ఏర్పాటుచేసుకోవాలన్నారు. మండపాల వద్ద డిజెలకు అనుమతులు లేవన్నారు. విగ్రహాల నిమజ్జనం సందర్భంగా గట్టి భద్రతా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా కుప్పం ఎస్పీగా బొడ్డు హేమంత్ ఆదివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు పోలవరం జిల్లా చింతూరు ఎఎస్పీగా విధులు నిర్వహించి ప్రస్తుతం కుప్పం ఎస్పీగా నియమితులై బాధ్యతలు చేపట్టారు.

# ఎండిన చెరువులు...అడుగంటిన నీటిమట్టం

### -ఎల్‌నీనో ప్రభావం తీవ్రం



శ్రీకాళహస్తిలోని అయ్యలనాడు చెరువులో క్రికెట్ ఆడుతున్న దృశ్యం

(శ్రీకాళహస్తి ప్రభాతవార్త బృందం)

తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో ఈశాన్య రుతుపవనాలతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. జిల్లాలోని తూర్పు మండలాల్లో అక్టోబర్‌నుంచి డిసెంబర్ వరకు సుమారు 1,000 మి.మీల వర్షపాతం నమోదు కావటం ఆనవాయితి. అయితే ఇటీవల సంవత్సరాల్లో రుతుపవనాల వర్షాలు కరువయ్యాయి.కేవలం బంగాళాఖాతంలో అల్పపీడనంతో వర్షాలు కురవటం చెరువులు కుంటలు నిండుతున్నాయి. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారుతుంది.ఈ ఏడాది కూడా ఆగస్టు సాధారణ సగటు వర్షపాతం 124.3 మిమీ లు కాగా 107.6 మిమీలు నమోదైంది.సెప్టెంబర్ సాధారణ సగటు వర్షపాతం 130.6 మిమీలు కాగా ఇప్పటి వరకు వరుణుని కరుణ లేదు దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.రుతుపవనాల గమనం మారుతుంది. కాబట్టి ఈ ప్రాంతంలో బంగాళాఖాతంలో ఏర్పడే తుఫాన్లపై వర్షం రాక ఆధారపడి ఉంటుందని రైతులు వాపోతున్నారు. ఇక స్వర్ణముఖి నదీ తీరాన గల సుమారు 100 గ్రామాల్లో నదిలో ఒకసారి నీరు పారితే తప్ప బావుల్లో ఊటరాదు. బావులు నిండవు. బోర్లలో భూగర్భజలాలు పెరగవు.దాంతో అన్నదాతలు 'స్వర్ణముఖి పారుతుందా? లేదా? అని ఎదురు చూస్తుంటారు. గత 25సంత్సరాలుగా రుతుపవనాలతో వర్షాలు కురిసి నది పారటంలేదు. దాంతో భూగర్భ జలాలు అడుగింటి పోతున్నాయి. నదీ తీరాన కూడ సుమారు 100 నుంచి 150 అడుగుల లోతు వెళితే తప్ప నీరు లభ్యత లేదు.దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారుతుంది.పట్టణంలో మంచినీటి సరఫరా తెలుగుగంగపై అధారపడి ఉంది. ఇప్పటి వరకు నది పారలేదు.దాంతో బావులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. బోర్లలో నీరు సన్నగా వస్తుంది. శ్రీకాళహస్తి ఇరిగేషన్ సబ్‌డివిజన్‌లోని శ్రీకాళహస్తి మండలంలో 131 చెరువులు తొట్టంబేడు మండలంలో 104 చెరువులున్నాయి. రాష్ట్రంలోనే మైనర్ ఇరిగేషన్ పరిధిలోని తొండమనాడు చెరువు అతి పెద్దది. ఈ చెరువు కింద 7 లింక్ చెరువులున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది తిరుపతి నుంచి వచ్చే మురికి నీరు తప్ప చెరువులో నీరు లేదు.దాంతో ఈ చెరువు కింద రబీ సీజన్‌లో పంటలు వేసుకునే రైతులు వ్యవసాయం మాట అటుంచితే కనీసం పశువులకు నీరు కూడా లేని దుస్థితి చోటు చేసుకుందని వాపోతున్నారు.

దర్శించండి తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానము, కాణిపాకం
ఆహ్వానము
SRI KANIPAKA



బ్రహ్మోత్సవములు 14-09-2026 నుండి 04-10-2026 వరకు
కాణిపాకం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
Email: kanipakam_eo@yahoo.com www.srikanipakadevasthanam.org
Enquiry: 08573 - 281540, 281747 Accomodation: 281640, 281222 Annadanam: 281112

14-09-2026 సోమవారం వినాయక చవితి
15-09-2026 ధ్వజారోహణం
21-09-2026 సోమవారం రథోత్సవం
22-09-2026 మంగళవారం తిరుకళ్యాణం, ధ్వజావరోహణ
03-10-2026 శనివారం పుష్ప పల్లకి సేవ
04-10-2026 ఆదివారం తెప్పోత్సవం

భక్తులెల్లరూ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మనవి.
అందరూ ఆహ్వానితులే!

శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ పథకము
సకల దేవతామూర్తులు కొలువైయున్న గోమాతను పూజించి పునీతులు కండి. దేవస్థానం నిర్వహిస్తున్న "గోశాలకు"విరివిగా విరాళములు అందించి శ్రీస్వామివారి దీవెనలతో పాటు గోమాత ఆశీస్సులు కూడా పొందగలరు. మీ విరాళములు" ఆన్‌లైన్/ డిడి/నగదు/చెక్కు/ ద్వారా ఈఓ కాణిపాకం దేవస్థానం వారి పేరున చెల్లించవచ్చు.
అకౌంట్ నెం: 395703422912, ఐఎఫ్ఎస్‌సి కోడ్: ఎస్‌బిఐఎన్0010105, స్టేట్ బ్యాంకు ఇండియా,కాణిపాకం.

శాశ్వతపూజలు (10 సంవత్సరముల కాలపరిమితి)
1,కళ్యాణోత్సవం -రూ.15,116/- 2.ఊంజల్‌సేవ -రూ.7,500/-
3.అభిషేకం -రూ.7,500/- 4.గణపతిహోమం -రూ.10,000/-
5.నిత్యార్చన -రూ.2,500/- 6.ఉచిత ప్రసాదం-రూ.1,116/- ఆపైన,
పై పూజలకు నిర్ణయించిన రుసుములు నేరుగా, ఆన్‌లైన్ ద్వారా కార్యనిర్వహణాధికారి, స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం వారి పేరు మీద రశీదు పొందగలరు.
అకౌంట్ నెం.13610011000001, ఐఎఫ్ఎస్‌సి కోడ్: యుబిఐఎన్ఓ 813613, యూనియన్ బ్యాంకు కాణిపాకం.

శాశ్వత నిత్యాన్నదాన పథకము
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం నందు ప్రతి రోజూ వేలాది మంది భక్తులకు నిత్యాన్నదానం దిగ్విజయంగా నిర్వహించబడుతున్నది. ఈపవిత్ర కార్యంలో భాగస్వాములు కండి. విరివిగా "విరాళములు" అందించి శ్రీస్వామివారి కృపకు పాత్రులు కండి. మీ విరాళములకు ఆదాయపు పన్ను "సెక్షన్ 80జి" కింద పన్ను మినహాయింపు కలదు.దాత కోరిన రోజున ఆరి కుటుంబ సభ్యుల పేరిట అన్నదానం నిర్వహించబడును. మీ విరాళములు" ఆన్‌లైన్/ డిడి/నగదు/చెక్కు/ ద్వారా ఈఓ కాణిపాకం దేవస్థానం వారి పేరున చెల్లించవచ్చు.
అకౌంట్ నెం.13610011000002, ఐఎఫ్ఎస్‌సి కోడ్: యుబిఐఎన్ఓ 813613, యూనియన్ బ్యాంకు కాణిపాకం.

తమ రాకకై ఎదురు చూచువారు : కాణిపాకం ఆలయ ఉభయదారులు, పరిసర గ్రామస్థులు, దేవస్థానం సిబ్బంది.



శ్రీకె.పెంచల కిషోర్, బిటెక్, ఎంబిఏ., కార్యనిర్వహణాధికారి మరియు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్

స్వామి వారి సేవలో



శ్రీ వి.సురేంద్రబాబు @ మణి నాయుడు చైర్మన్, ధర్మకర్తల మండలి

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం



**- కూటమి పార్టీలు ఐక్యంగా, సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయం**
**- జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి పార్టీ నేతల సమన్వయ కమిటీ సమావేశం**

**చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు వేయాలని కూటమి పార్టీల నేతలు నిర్ణయించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు అనుసరించాల్సిన వ్యూహంపై కూటమి పార్టీల ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జనసేన ఉంగటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్టీలు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి ఎన్నికల్లో విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. కూటమి పార్టీల్లో చిన్న చిన్న అభిప్రాయ బేధాలు, సమాచార లోపాలు తలెత్తితే పరస్పరం చర్చించుకుని పరిష్కరించుకుని ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కూటమి నాయకత్వం మధ్య వున్న ఐక్యత, సమన్వయం జిల్లాల్లోను కొనసాగించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సీట్ల కేటాయింపుపై రాష్ట్ర కూటమి నాయకత్వం, పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి, అనంతరం జిల్లాలో సమన్వయంతో ఎన్నికల కార్యాచరణ రూపొందించుకుని ఎన్నికల్లో పక్కాగా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మున్సిపాల్టీలు, ఎంపిటిసీ, జడ్పీటిసీ, సర్పంచ్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఐక్యంగా పని చేయాలని సమావేశంలో నాయకులు తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్‌నాయుడు, జనసేన సమన్వయ కమిటీ సభ్యులు మెరుపుల మహేష్, ఉయ్యాల శ్రీనివాస్, బాగల అరుణ, బిజెపి సమన్వయ కమిటీ సభ్యులు గుట్ట ప్రభాకర్‌నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ బిఎన్. రాజసింహులు, తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరులో వినాయక చవితి సందడే సందడి

**పలమనేరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



వినాయకచవితి సందర్భంగా పలమనేరులో పండుగ సందడి నెలకొంది. ఈ నెల 14న వినాయక చవితి కావడంతో పట్టణంలోని వీధులన్నీ కిటకటలాడుతున్నాయి. ముఖ్యంగా ఈశ్వరుని గుడి వీధి, మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద, గంగమ్మగుడి బజారువీధుల్లో ఇసుక వేస్తే రాలనంత రద్దీ నెలకొంది. ఇక వీధివీధినా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 170 వరకు విగ్రహాలు ఏర్పాటు చేయడానికి పందిళ్ళు వేసి ఎదురు చూస్తున్నారు. వినాయకుని విగ్రహాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. నిత్యావసర సరుకుల నుండి పూజ సామాగ్రివరకు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అర అడుగు ఎత్తు నుండి 6,7 అడుగుల ఎత్తు వరకు రంగురంగు విగ్రహాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కొంత మంది పర్యావరణ పరిరక్షణ పేరుతో మట్టి విగ్రహాలు కొనుగోలు చేస్తున్నారు. రూ.25 నుండి సైజును బట్టి రూ.5 వేలు, రూ.10 వేలు, రూ.15 వేలు. రూ.20 వేలు. 25 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. పండుగ కావడంతో ధరలు గురించి ఎవరూ పట్టించుకోవడంలేదు. విగ్రహం కొనుగోలు చేసి పట్టుకెళ్ళడం జరుగుతోంది. ఇక పూజ సామాగ్రి ధరలు పూల నుండి టెంకాయ కర్పూరాలు, అరటి పిలకలు, మామిడాకులు, చెరుకు గడలు, వెదురు పుల్లలు, జిల్లేడు మొగ్గలు, ఇంకా పూజకు ఉపయోగించే కాయలు పండ్లు ధరలు ఇష్టారాజ్యంగా అమ్ముతున్నారు. ఆపిల్ కేజీ రూ.300, జాయ కాయలు రూ.150. ఎలక్కాయలు కాయ రూ.20 నుండి రూ.30 వరకు విక్రయిస్తున్నారు. పూలు మూర రూ.40 నుండి రూ.50 వరకు, టెంకాయ సైజును బట్టి రూ.20 నుండి 50 వరకు, గుమ్మడికాయ రూ.75 నుండి వంద వరకు. అరటిపళ్ళు కేజీ రూ.50 నుండి రూ.75 వరకు అమ్మతున్నారు. ఇక బియ్యం ధరలు కూడా ఆకాశాన్నంటాయి. కేజీ సోనామసూరా రూ.70, ఆహార్ బియ్యం రూ.68 వంతున ధరలు పలుకుతున్నాయి. పాలు పెరుగు ధరలు కూడా పెరిగిపోయాయి. పాలు లీటరు రూ.50, పెరుగు అరలీటరు రూ.37 వంతున ధర పలుకుతోంది. వినయక చవితి అంటే మాటలు కాదు, ప్రతి ఇంట్లోనూ వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో ఉపవాసాలతో పూజలు చేస్తారు. వినాయకుడు చల్లగా ఆశీర్వదించాలని, ఏడాది పొడవునా సుఖసంతోషాలతో గడపాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటారు. దీంతో అప్పులు చేసి అయిన పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

## గణనాధుని సేవలో పలువురు ప్రముఖులు

**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని శనివారం రాత్రి పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి సరఫరా మరియు పారిశుద్యం శాఖ ఇంజనీరింగ్ ఇన్ గాయత్రీదేవి, ప్రభుత్వం అదనపు కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్నిమాపకశాఖ డిజీ వెం రమణలు వేర్వేరుగా కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్, బాలాజినాయుడు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు శనివారం రాత్రి రెండున్నర లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నోకు చెందిన దిలీప్‌కుమార్ సింగ్ అనే భక్తుడు గోసంరోణ ట్రస్ట్‌కు లక్ష రూపాయలు, అభివృద్ధి పథకాలకు లక్ష రూపాయలు, శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొతా _న్ని కుటుంబసభ్యులతో కలసి ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, ఆలయ ఏఈఓ రవీంద్రబాబులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయఅర్చకులు, టెంపుల ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** వినాయకచవితి పండుగ పర్వదినం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా భక్తులు కాణిపాకంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈమేరకు టీటీడీ బోర్డు మాజీ సభ్యులు సిద్దిపేటకు చెందిన మురంశెట్టి రాములు, కల్లూరు గణేష్ సేవాసమితికి చెందిన బాలాజి అనే భక్తులు కాణిపాకంలో 1000 వినాయకుని మట్టి విగ్రహాలను భక్తులకు, కాణిపాకం పరిసర గ్రామస్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. విగ్రహాలను ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ చేతుల మీదుగా భక్తులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాలకమండలి సభ్యులు

## వి.కోటలో బస్సుల రాకపోకలకు తాత్కాలిక మార్పులు

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

వి.కోట ఆర్టీసీ బస్టాండులో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల కారణంగా మంగళవారం నుంచి బస్సుల రాకపోకల్లో తాతా ్కలిక మారు ్పలు ఉ ంటాయని డిపో మేనేజర్ రవి తెలిపారు. పనులు పూర్తయ్యే దాకా బస్టాం డులోని బస్సులను అనుమతించలేమన్నారు. ప్రయాణీకులకు అసౌకర ్యం కలగకుండా ప్రత్యామ్నాయ ప్రాంతంనుంచి రాకపోకలకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రయాణీకులు సహకరించాలని కోరారు.

## మహిళా సాధికారతకు సిఎం పెద్దపీట

**- ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం**



**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

సిఎం చంద్రబాబునాయుడు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని కంగుందిలో డ్వాక్రా సంఘాల లీడర్లకు శిక్షణ, అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం చెందితే వారి కుటుంబాలు సైతం ఎదుగుతాయన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించారు. మహిళలు కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాక కుటుంబానికి, సమాజానికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నాయకత్వం వహించే శక్తిగా మలచాలనే సిఎం చంద్రబాబు సంకల్పానికి అనుగుణంగా మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. కుప్పంలో మహిళల అభ్యున్నతికి వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. మహిళలు స్వయం ఉపాధితో ఎంతో ఎత్తుకు ఎదగవచ్చన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నాం

## ఉచిత కంటి ఆపరేషన్లకు 17మంది ఎంపిక

**బైరెడ్డిపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



స్థానిక జడ్పీ హైస్కూల్‌లో చెన్నై శ ంకర నేత్రాలయ, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. సుమారు 32మంది శిబిరంకు హాజరు కాగా వైద్యులు వారికి కంటి పరీక్షలు జరిపి 17మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. శిబిరంకు హాజరైన వారికి శ్రీనివాసహోటల్ నిర్వాహకులు భోజన వసతి కల్పించారు.

## ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న గంగాధరం

**గంగాధర నెల్లూరు సెప్టెంబరు 13 ప్రభాతవార్త**



ఇటీవల మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసి విశ్రాంత ఉపాధ్యాయుడిగా కూడా పేద విద్యార్థులకు పాఠశాల సామాగ్రి మరియు విద్యా పరికరాలను విరాళంగా అందించడమే కాక ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం బోధన సామాజిక సేవ మరియు పర్యావరణ అవగాహన పట్ల ఆయన సేవాభావాన్ని గుర్తించి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ పౌండేషన్ వారు జాతీయ స్థాయి సేవ పురస్కారం 2026 అవార్డును బెంగుళూరులోని జక్కూర్‌లో ఉన్న అంబేద్కర్ సామూహిక భవన్ నందు ఈయనకు ఉత్తమ పురస్కారాన్ని అందించారు. ఈయనతో పాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విద్యార్థి వృద్ధికి ఎనలేని సేవ అందించిన మండలంలోని ఎ.వెంకటాపురం పాఠశాలలో గ్రేట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పురుషోత్తం కూడా పురస్కారాన్ని అందుకున్నాడు. వీరిని మండల విద్యాశాఖ అధికారులు తోటి ఉపాధ్యయులు అభినందనలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అభయహస్తం

**- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

సిఎం సహాయనిధి పేదల పాలిట ఆపన్న హస్తంలా తోడ్పాటు అంది స్తోందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. చిత్తూరు ఎంపీ కార్యాలయంలో ఆదివారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 19 మంది లబ్దిదారులకు రూ.9.37 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ అందించడానికి సిఎం తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి స్ఫూర్తితో తాను సైతం నిరుపేదలకు అండగా నిలిచి వారికి సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ పేర్కొన్నారు.

# రూ.110 కోట్లతో మౌలిక సదుపాయాల అభివృద్ధి

**- ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్**



**చిత్తూరురూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:**

చిత్తూరు సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విన్నవిస్తే రూ.110కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. ఆదివారం దుర్గానగర్‌కాలనీలో స్థానిక తెదేపా నేత వరుణ్‌కుమార్ ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం వరుణ్‌లాంటి కష్టపడేవారికి సహకారం అందిస్తే ఆ ప్రాంతాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. దుర్గానగర్ కాలనీలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం సిసి కెమరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన ప్రాంతాల్లోనూ స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు ముందుకొచ్చి అభివృద్ధి పనులకు చేయూత అందించాలన్నారు. చిత్తూరు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే నగరంలో ప్రధాన రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నామని, తాజాగా సిఎం రూ.110 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఇందులో రూ.80 కోట్లు రోడ్ల అభివృద్ధికి రూ.20 కోట్లు లైట్లకు, రూ.10కోట్లు డ్రైనేజీల నిర్మాణం కోసం మంజూరు చేసినట్లు తెలిపారు. ఇదివరకే పురపాలకశాఖ మంత్రి డ్రైనేజీల నిర్మాణం కోసం రూ.80కోట్లు మంజూరు చేశారని గుర్తు చేసారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు అనవసర విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే గురజాలజగన్‌మోహన్ తెలిపారు. రాజకీయాలు చేయడానికి రాలేదని తనపై నమ్మకంతో ఎమ్మెల్యేగా ఎన్నుకొన్న ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతో పనిచేస్తూ ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. చిత్తూరు ప్రజల సంక్షేమం కోసం చేసిన శ్రీనివాస కళ్యాణం పైన విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వరుణ్‌కుమార్, ఈశ్వరరావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## దసరా ఉత్సవాలకు ఆహ్వానం



**కరపత్రాలు విడుదల**

**పలమనేరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

పలమనేరు పట్టణంలోని పాతపేటలో వెలసిన కనకదుర్గమ్మ గుడిలో శరన్నవరాత్రి దసరా ఉత్సవాలకు ఆహ్వానం పలుకుతూ కరపత్రాలు విడుదల చేశారు. ఆదివారం స్థానిక గుడి ఆవరణలో ఈ మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అక్టోబర్ 11 ఆశ్వయిజ శుద్ధ పాడ్యమి నుండి 20న ఆశ్వయిజ శుద్ధ దశమి వరకు దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు. భక్తుల సహకారంతో ఉత్సవ కాలంలో చండీహోమంతో పాటు ప్రతి రోజూ అన్నదానం, అమ్మవారికి విశేష అలంకరణలు ఉంటాయన్నారు. కమిటీ నిర్వాహకులు తిరుమల రావు, కెవి రమణ, సిపి ప్రకాష్, కెఎం నాగరాజు, యువరాజు, మునీంద్ర, బలవర్ధరాజు, రత్నమ్మ, వెంకటేష్, తేజ, సురేష్, విజయలక్ష్మి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాగిమానుమిట్టకు నూతనంగా సిసి రోడ్డు

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మండలంలోని వానగుట్టపల్లి పంచాయతీ రాగిమానుమిట్ట గ్రామానికి నూతనంగా సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఇటీవలే 'వార్త'లో రాగిమానుమిట్ట రోడ్డు దుస్థితిపై కథనం వెలువడిన విషయం విదితమే. దీనిపై స్పందించిన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సుమారు 24లక్షల వ్యయంతో గ్రామానికి సిసి రోడ్డు నిర్మిస్తున్నారు. దీంతో గ్రామస్తులు సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నేత అక్మల్, స్థానిక యువత పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మండలంలోని చెక్కునత్తం పంచాయతీ బాబునగర్ గ్రామంలో రైతుల సౌకర్యార్థం నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, రెస్కో డైరెక్టర్లు జెఎంసి మురళి, హరోగరన్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో నేతలు బీరప్ప, వినోద్, రాము, లైన్‌మెన్‌లు శంకర్, ఆనంద్ పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు చేస్తున్న మంచిని చెబుదాం

**- రెస్కోఛైర్మన్ ప్రతాప్‌కుమార్**



**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

సిఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరించి వారి మద్దతు మరింత పొందుదామని రెస్కోఛైర్మన్ ప్రతాప కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధి కత్తిమానిపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. నాయకులు ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కార్పోరేషన్ డైరెక్టర్ మణి, నాయకులు డాక్టర్ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, డికెపల్లి మణి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## వైకాపా అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**- వైకాపా మున్సిపల్ అధ్యక్షుడు హఫీజ్**

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



త్వరలో జరగనున్న కుప్పం మున్సిపాలిటీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల గెలుపుకు పార్టీ నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని వైకాపా మున్సిపల్ అధ్యక్షుడు ఎస్‌డి హఫీజ్ కోరారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్సీ ్స భరత్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన వైకాపా మున్సిపల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేస్తుందన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న 32వార్డుల్లోను పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థులు పోటీ చేస్తారన్నారు. అనంతరం ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోహన్‌రాం, మునిరాజు, కౌన్సిలర్లు రాజ్‌కుమార్, నాగరాజు, మణి, వార్డు ఇన్‌చార్జ్‌లు మూర్తి, బాలాజీ, మునెప్ప, కన్నన్, రమేష్‌రెడ్డి, నరేష్, అబ్బాస్, జీలాని తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం మున్సిపల్ పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఆదివారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల జాబితాను మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రావు ప్రకటించారు. మున్సిపల్ పరిధిలో 32 వార్డులకు గాను 64 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశామని కమీషనర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు తదితర చోట్ల పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

## సాంకేతిక విద్యలో కెఇసి గణనీయ ప్రగతి

**- బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్**

**-ఘనంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు !!**

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**




పాతికేళ్ల ప్రస్థానంలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ గణనీయమైన ప్రగతి సాధించిందని బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ సిల్వర్ జూబ్లీ వేడుకలను కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నాక్ ఎ గ్రేడ్, ఎన్‌బిఎ అక్రిడిటేషన్, ఐఎస్ఒ 9001:2015 సర్టిఫికేషన్‌తోపాటు కళాశాల అటానమస్ హోదా సైతం సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈసందర్భంగా కళాశాలలో పాతికేళ్లుగా సేవలు అందించిన ఉద్యోగులను యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఉద్యోగుల సేవలను అభినందించారు. ఉద్యోగుల సేవలు కళాశాల ప్రస్థానంలో కీలకమైనవన్నారు. అనంతరం కలర్‌ఫుల్ క్రాకర్, షార్ట్‌ఫిల్మ్, నృత్యం, ఫ్లాష్‌మాబ్, క్రికెట్ పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందించారు. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా అమిగోస్ లైవ్ బ్యాండ్ కాన్సర్ట్ - మ్యూజికల్ నైట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాశాల విద్యార్థులు సందడి చేశారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, సెక్రటరీ సాగర్ రాజ్, ట్రెజరర్ ఎన్.శాంత, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు, హెచ్‌ఒడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి పోలీస్ గ్రీవెన్స్ రద్దు

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రతి సోమవారం జిల్లా పాత పోలీసు కార్యాలయంలో నిర్వహించే పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను వినాయకచవితి పండుగ పురస్కరించుకుని ఈ సోమవారం రద్దు చేసినట్లు ఎస్పీ తుషార్ దూడి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవ్వరు ఫిర్యాదులు తీసుకుని ఈ వారం జిల్లా పాత పోలీసు కార్యాలయంకు రావద్దని ఆయన సూచించారు.

4 CTR 3:14 CTR 3.qxd 9/13/2026 11:02 PM Page 1



## రేపు మంత్రిచే గణనాధునికి పట్టువస్త్రసాల బహూకరణ

**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం వినాయకచవితి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించనున్నట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. ప్రతి ఏటా ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ అని తెలిపారు. ఈమేరకు సోమవారం వినాయకచవితి సందర్భంగా మంత్రి రాంనారాయణరెడ్డి కాణిపాకం చేరుకుని స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌తో కలసి స్వామివారికి పట్టువస్త్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై

**ఓబులవారిపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మండలంలో ఉన్న 22 పంచాయతీలలోనూ వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఆ తరువాత మూడు రోజుల పాటు వినాయక నిమజ్జనం వరకు వినాయక ప్రతిమల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలకు రావు లేకుండా ఆయా గ్రామాల ప్రజలు గ్రామాల్లో ఉన్న పెద్ద మనుషులు ఆధ్వర్యంలో. ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఓబులవారిపల్లి ఎస్సై సుజన్ కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పోలీస్ యాక్ట్ ఉన్నందున ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగలు జరుపుకోవాలని ఎక్కడైనా ఎవరైనా లేదా ప్రజలను ఇబ్బంది పెట్టిన వారిపైన పీడీ యాక్ట్ లు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు.

## చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి



**చిట్వేలి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

వినాయక చవితి పండుగను ప్రజలం దరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాం త వాతావరణంలో జరుపుకోవాలని పోలీసు అధికారులు పండుగ కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు, కోడూరు రూరల్ సీఐ డి. శ్రీనివాసులు, స్థానిక ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్ మండలంలోని సిద్ధారెడ్డిపల్లి, వెంకటరాజపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వినాయక కమిటీ సభ్యులతో సమావేశమై పండుగ నిర్వహణపై పలు సూచనలు చేశారు. నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఊరేగింపులను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కమిటీ సభ్యులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. పరస్పర సమన్వయంతో వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా నిర్వహించాలని అధికారులు గ్రామ కమిటీ సభ్యులకు సూచించారు.

## మండపాల వద్ద విద్యుత్ జాగ్రత్తలు తప్పనిసరి

**చిట్వేలి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాల పరిధిలోని పండుగ కమిటీ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (డీఈఈ) బాలాజీ సూచించారు. ఆదివారం తాను మాట్లాడుతూ మండపాల వద్ద విద్యుత్ వైర్లు, కనెక్షన్లు, లైటింగ్ ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. మండపాల వద్ద విద్యుత్ సరఫరా కోసం నాణ్యమైన వైర్లు, స్విచ్‌లు, ప్లగ్‌లు వినియోగించాలని, తాత్కాలిక కనెక్షన్లను నిపుణు లైన సిబ్బందితోనే ఏర్పాటు చేయించుకోవాలని తెలిపారు. విద్యుత్ వైర్లు నీటికి తడవకుండా, ప్రజలకు అందకుండా సురక్షితంగా ఏర్పాటు చేయాలని సూచించారు. షార్ట్‌సర్క్యూట్ జరిగే అవకాశం ఉన్నందున ఓవర్‌లోడ్ కనెక్షన్లు ఉపయోగించరాదన్నారు. మండపాల వద్ద విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు నిర్వాహకులు స్వయంగా మరమ్మతులు చేయకుండా విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాలని డీఈఈ బాలాజీ సూచించారు. పండుగను భక్తిశ్రద్ధలతో, సురక్షిత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు విద్యుత్ భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. ఏదేని విద్యుత్ ఇబ్బంది కలిగితే మమ్మల్ని సంప్రదించాలని, మా సిబ్బంది సకాలంలో స్పందిస్తారని డిఈఈ బాలాజీ అన్నారు

## శ్రీ అంకాలమ్మ ఆలయ పునః నిర్మాణానికి పూజలు



**పెనగలూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

పెనగలూరు మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామంలో పురాతనమైన ఆలయం శ్రీ అంకాలమ్మ దేవత ఆలయ పునః నిర్మాణానికి ఆదివారం గ్రామ ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ లేబాక శ్రీనివాసులురెడ్డి, ఆయన సతీమణి మాజీ సర్పంచ్ లేబాక రాజమ్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునఃనూతన నిర్మాణం విజయవంతంగా పూర్తవ్వాలని, గ్రామ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ పవిత్ర గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## 128 విగ్రహాలకు పోలీసుల అనుమతి: ఎస్ఐ



**రైల్వే కోడూరు రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండలంలో పోలీసుల అనుమతి తో 128 విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు రైల్వే కోడూర్ ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు మండల పరిధిలో విగ్రహాల ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పక పోలీసుల అనుమతి ఉండాల్సిందేనని ఆయన తెలిపారు. ఎవరైనా అనుమతి లేని విగ్రహాల నిర్వహణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. జిల్లాఎస్పీ, రేణిగుంటడిఎస్పిపర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## పండుగ సందర్భంగా గ్రామాల్లో వీధి దీపాల వెలుగులు



### టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు కొత్త బాలకృష్ణ

**పెనగలూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో వీధి దీపాల వెలుగులు విరజల్లుతున్నాయని మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు, ఎక్స్ ఎంపిటిసి సభ్యుడు కొత్త బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ వస్తోందని వీధి దీపాల చాలా చోట్ల వెలగడం లేదని రైల్వే కోడూరు టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. వారి ఆదేశానుసారం ఎంపీడివో మోహన్, పెనగలూరు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, పంచాయతీ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం నాయుడు ల ప్రత్యేక చొరవతో వీధిదీపాలనుమరమ్మతులు మరియు కొత్త లైట్లను వేపించినట్లు తెలిపారు.

## రాయలచెరువులో మహిళ మృతదేహం



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

రాయలచెరువులో ఓ మహిళ మృతదేహాన్ని ఆదివారం స్థానికులు గుర్తించారు. చెరువులోకి వెళ్ళిన స్థానికులు మహిళ మృతదేహం తేలియాడుతుండటంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతోఎస్ఐ భక్తవత్సలం హుటాహుటిన తన సిబ్బందితో సంఘటనా స్థలి వద్దకు చేరుకున్నారు. చెరువులో నుండి మృతదేహాన్ని వెలికితీసి శవపంచనామా నిర్వహించగా, మృతురాలి వద్ద ఆదార్ కార్డు లభించడంతో తిరుపతి, సత్యనారాయణపురంకు చెందిన వెంకటలక్ష్మి (41)గా గుర్తించారు. దీంతో మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతురాలికి ఒక కుమార్తె, కుమారుడు వున్నట్లు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వెంకటలక్ష్మి ఆత్మహత్యకు పాల్పడిందా, ఎవరైనా హత్య చేసి చెరువులో పడవేశారా అనేది పోలీసు విచారణలో తెలియాల్సి వున్నది.

## తిరుపతిలో 500 మట్టి గణపతుల పంపిణీ

### పర్యావరణహిత వినాయక చవితికి ఏఎస్ఎఫ్ పిలుపు

**తిరుపతి విద్య, సెప్టెంబర్ 13 ప్రభాత వార్త**



వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించేలా ఆంధ్ర స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఎస్ఎఫ్) ఆధ్వర్యంలో మట్టి గణపతుల ఉచిత పంపిణీ చేపట్టారు. బైరాగిపట్టెడలోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ పార్కు వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 500 మట్టి వినాయక విగ్రహాలను నగరవాసులకు ఉచితంగా అందజేశారు. ఏఎస్ఎఫ్ వ్యవస్థాపకుడు హేమాద్రి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ముఖ్య అతిథిగా హాజరై మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగల సమయంలో పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణహితమైన వేడుకలకు ప్రజలు సహకరించవచ్చని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఇంట్లో మట్టి గణపతిని ప్రతిష్ఠించేందుకు ప్రజలు ముందుకు రావాలని రవినాయుడు కోరారు. ప్రకృతికి హాని కలిగించే విగ్రహాల వినియోగాన్ని తగ్గించి, సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా కాలుష్య నియంత్రణకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థులు, యువతలో అవగాహన పెంచేందుకు ఏఎస్ఎఫ్ తరఫున ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పండుగను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూనే ప్రకృతికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు గార్లపాటి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతిప్రకాశ్, టీడీపీ సీనియర్ నాయకుడు మునిరామయ్య, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు రంజిత్ నాయుడు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వాల్ముని, దిలీప్ చౌదరి, మధు చౌదరి, లోకేష్, గోపి తదితరులు పాల్గొన్నారు. ఏఎస్ఎఫ్ కార్యకర్తలు, విద్యార్థులు, నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మాదక ద్రవ్యాలకు యువతను దూరం చేయడమే లక్ష్యం..!

### 176 మంది యువకులకు గంజాయి పరీక్షలు: సిఐ




**చంద్రగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

చంద్రగిరి సబ్ డివిజన్‌లో యువతను మాదక ద్రవ్యాల బారినుండి రక్షించాలనే బాధ్యతను లక్ష్యంగా చేసుకుని పోలీసులు పనిచేస్తున్నట్లు సిఐ సురేష్‌కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్ క్వాటర్స్ గ్రౌండ్‌లో ఆదివారం ఆయన యువతకు మారోమారు గంజాయి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు.. జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలను చంద్రగిరిలో రెండవసారి "గంజాయిని నిర్మూలిద్దాం" పరీక్షను చేద్దాం - మత్తును వదిలిద్దాం" కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 176 మంది యువకుల నుండి నమూనాలను సేకరించి గంజాయి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. డబ్బు సంపాదించడంలో ఈజీ మనీకి అలవాటుపడిన కొంత మంది గంజాయి విక్రయదారులు వారి స్వలాభం కోసం యువకుల్ని మత్తుకు బానిసలను చేస్తారని అన్నారు. సమాజంలో గౌరవ మర్యాదలతో జీవించే తల్లిదండ్రులకు మత్తుకు బానిసలైన పిల్లల వలన కలిగే నష్టాలను, అవమానాలను వివరించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించి గంజాయికి, మత్తుపధార్థాలకు దూరంగా వుండాలని అన్నారు. చంద్రగిరిలో సిఐ సురేష్‌కుమార్ గంజాయి నిర్మూలనకు చేస్తున్న కృషి పట్ల సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రవిప్రకాష్ రెడ్డి, అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత నాణ్యత, అధిక పాల దిగుబడికి అభినందనలు

### ఎస్వీ పశు వైద్య విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా.వైకుంఠరావు

### ఎల్ నినో ప్రభావంపై ఐతేపల్లి పాడి రైతులకు అవగాహన



**చంద్రగిరి, స్టెంబర్ 13 ప్రభాతవార్త:**

అత్యంత నాణ్యత, అధిక పాల దిగుబడి సాధించిన ఐతేపల్లి పాడి రైతులకు ఎస్వీ పశు వైద్య విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా.వైకుంఠరావు అభినందనలు తెలియజేశారు. మండల పరిధిలోని ఐతేపల్లిలో ఆదివారం పాడి రైతులకు ఎల్ నినో ప్రభావంతో ఎదురయ్యే వర్షాబావ పరిస్థితులను ఎదుర్కోవడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల సంరక్షణ, ఆరోగ్యాన్ని పెంపొందించడంపై పలు సూచనలు చేశారు. పశు పోషణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ చిట్టిబాబు, చంద్రగిరి ఏడి డాక్టర్ ఆవుల ప్రసాద్, దోర్నకంబాల పశు వైద్యాధికారి డాక్టర్ జానకమ్మ, రైతులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## బంగారు పతకం సాధించిన దండు పూజకు అభినందనలు

**తిరుపతి క్రీడ, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:**



ఇటీవల బెంగళూరులో నిర్వహించిన 80వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్-2026లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి దండు పూజ ఉమెన్స్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడం పట్ల శాప్ చైర్మన్ రవి నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దండు పూజను అభినందించిన శాప్ చైర్మన్ రవి నాయుడు, దక్షిణ భారత స్థాయి ప్రతిష్టాత్మక బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్రానికి బంగారు పతకం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవడంతో పాటు నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. దండు పూజ రానున్న జాతీయ, అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో మరిన్ని విజయాలు సాధించి ఆంధ్రప్రదేశ్‌కు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్రంలోని యువ క్రీడాకారులు దండు పూజ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శాప్ చైర్మన్ రవి నాయుడు గారు పిలుపునిచ్చారు.

## విద్యుత్ ప్రమాదాలకు అవకాశం ఉండకూడదు

### డీఎస్పీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



**రేణిగుంట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

వినాయక మండపాలు నిర్మాణం, నిమజ్జనం సందర్భంగా ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు, ఏపీ ఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు సంయుక్తంగా సూచించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షి తంగా జరిగేలా పోలీసు, విద్యుత్ శాఖల మధ్య సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని చర్చలు జరిపారు. ఈ మేరకు రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు, రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి, అర్బన్ సీఐ జయచంద్ర, ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు, అర్బన్ ఏఈ పుణ్యకోటి, రూరల్ ఏఈ మల్లికార్జున, విద్యుత్ శాఖ సిబ్బందితో సమిష్టిగా సమావేశమై విద్యుత్ సంబంధిత భద్రతపై చర్చించారు. నిమజ్జన మార్గాల్లో విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, ఊరేగింపులో భారీ విగ్రహాలు, వాహనాలు విద్యుత్ తీగలకు తగలకుండా ముందస్తుగా పరిశీలించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాపై ప్రత్యేక చర్యలు చేపట్టి, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. నిమజ్జన కార్యక్రమం జరిగే ప్రాంతాల్లో విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించేలా విద్యుత్ శాఖల అధికారులు లైన్మాన్ లు అసిస్టెంట్ లైన్మెన్లు, విద్యుత్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పర్యవేక్షి ంచాలని అధికారులు సూచించారు. భక్తులు, నిర్వాహకులు కూడా విద్యుత్ భద్రతా నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా వినాయక మండపాల వద్ద విద్యుత్ దీపాల అలంకరణ చేసేటప్పుడు వైర్లు తగిలి విద్యుత్ ఖాతానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుదీకరణ చేస్తున్న ఎలక్ట్రీషన్లు విద్యుత్ వైర్లు జాయింట్లు ఉన్నచోట నాణ్యమైన టేపును ఇన్సులేషన్‌గా ఉపయోగించాలన్నారు. విద్యుత్ పనులు చేస్తున్నప్పుడు తప్పనిసరిగా చేతులకు ఇన్సులేటింగ్ గ్లౌజులు వాడాలన్నారు. పొరపాటున విద్యుత్ వైర్ల షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎట్టి పరిస్థితుల్లో నీరు పోయకూడదని బాగా ఎండిన మట్టిని పోసి మంటలను ఆర్పాలని చెప్పారు. లైన్ మాన్‌కు సమాచారం ఇచ్చి ట్రాన్స్ఫార్మర్ వద్ద స్విచ్ ఆఫ్ చేసిన తర్వాత నీరు పోసి మంటలను ఆర్పవచ్చని తెలిపారు.

## వైభవంగా శ్రీ ద్రౌపదీదేవి అమ్మవారి పట్టాభిషేకం



**పుత్తూరురూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:**

పుత్తూరు పట్టణంలో వెలసిన శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఉదయం మూల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు చేసి, మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు.

## శాసన రచనలో అఖిల సత్తా

### జాతీయ పోటీలో ద్వితీయ రన్నరప్‌గా తిరుపతి విద్యార్థిని

**తిరుపతి విద్య, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



న్యాయ విద్యలో ప్రతిభ కనబరుస్తున్న తిరుపతి విద్యార్థిని వడ్డే అఖిల జాతీయ స్థాయి పోటీలో సత్తా చాటారు. దేశవ్యాప్తంగా న్యాయ విద్యార్థులు పాల్గొన్న నేషనల్ లెజిస్లేటివ్ డ్రాఫ్టింగ్ కాంపిటీషన్-2026లో ద్వితీయ రన్నరప్‌గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందారు. శాసన ముసాయిదాల రూపకల్పనలో తన ప్రతిభను ప్రదర్శించి ఈ ఘనత సాధించారు. కొల్హాపూర్‌లోని భారతి విద్యాపీఠ్ న్యూ లా కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలో వివిధ న్యాయ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. చట్టపరమైన అంశాలను విశ్లేషించడం, వాటిని శాసన రూపంలో రూపొందించడం, అంశాన్ని స్పష్టంగా ప్రతిపాదించడం వంటి అంశాల్లో పోటీ నిర్వహించారు. ఈ పోటీలో అఖిల ప్రదర్శించిన ప్రతిభ ఆమెకు ద్వితీయ రన్నరప్ స్థానాన్ని దక్కేలా చేసింది. అఖిల ప్రస్తుతం డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్, తిరుపతిలో మూడేళ్ల ఎల్ఎల్‌బీ (ఆనర్స్) కోర్సు నాలుగో సెమిస్టర్ చదువుతున్నారు. చదువుతోపాటు న్యాయ రంగానికి సంబంధించిన పోటీల్లో పాల్గొంటూ తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటున్నారు. జాతీయ స్థాయి పోటీలో సాధించిన ఈ విజయం ఆమె విద్యా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది. పోటీకి అఖిలను సన్నద్ధం చేయడంలో ఈ.ఎం. అతీరా, షెరిన్ సి. అబ్రహం, మేఘా మరియం మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థిని సాధించిన విజయంపై కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్. తిప్పారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బిజయ్ కుమార్ బెహెరా హర్షం వ్యక్తం చేసి అభినందించారు. జాతీయ స్థాయిలో కళాశాలకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. అఖిలను అధ్యాపకులు, కళాశాల

# అధిక ధరలకు ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ జయకృష్ణ ఆదేశాలు




తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: నగరంలోని భక్తుల రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాల్లో హోటళ్లు, షాపుల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నగరంలోని హోటల్స్ లో, దుకాణాలలో భక్తులకు, ప్రజలకు అధిక ధరలకు ఆహారం పదార్థాలు విక్రయించినా, పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ హెచ్చరించారు. రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితరా ప్రాంతాల్లోని హోటల్స్, దుకాణాల్లో హెల్త్ ఆఫీసర్, లీగల్ మెట్రోలజీ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లోపల, బయట యాత్రికులు వియోగించే ఆహారపదార్థాలు అమ్మే 25 హోటల్స్, షాప్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్టాండ్‌లో అధిక ధరలకు విక్రయించే ఆరు షాపులకు లీగల్ మెట్రోలజీ ఇన్స్పెక్టర్ కేసులు వ్రాసి పెనాలిటీ విధించారు. మరికొన్నిచోట్ల పాకింగ్ ఆహార పదార్థాలు డేట్స్ ఎక్స్‌పయిరి అయిన వాటిని గుర్తించి స్వాధీనం చేసుకొని డెస్ట్రాయ్ చేయడం జరిగినది. వారికి పెనాలిటీ వేయడమైనది. పూర్తిగా నాణ్యత పాటించని బస్టాండ్ లోని శరవణ ఫాస్ట్ ఫుడ్ హోటలను బస్టాండ్ బయట పంజాభి ధాబా హోటలను తాత్కాలికంగా సీజ్ చేయడమైనది. కొన్ని హోటల్స్ ఐన హోటల్ ఒరియాన్, బాలాజీ వుడ్లాండ్స్ హోటల్, టేబుల్ 9 హోటల్స్ నాణ్యత పరిమానాలు పాటించడం, తనిఖీలో గుర్తించడమైనది మరికొన్ని హోటల్స్ సరియైన ప్రమాణాలు పాటించక ఎలుకలు తిరగడం, బొద్దింకలు, బల్లులు తిరగడం, హోటల్స్ రూప్ పెచ్చులు లేసిపోవడం, పెయింట్ రాలిపోవడం గమనించడం జరిగింది. వారందరికీ పెనాలిటీ వేసి నోటీసులు జారిచేయడమైనది ఫుడ్ సెఫ్టీ అధికారులు వారి పరిధిలో హోటల్స్ వారికీ హెచ్చరికలు జారిచేచారు. ఈ సందర్భంగా తిరుపతి నగర పాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ నగరంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలకు పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని యత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చేయడమైనదని, అలాగే యత్రికులకు నాన్యమైన ఆహారం అందించడంలో హోటల్స్ మరియూ షాపులవారి పై నిరంతరం తనిఖీలు నిర్వహించి నాణ్యమైన ఆహరపదార్థాలు సరసమైన రెట్లకే అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో ఎలాంటి అవకతవకలు జరిజిన హోటల్స్ పై కఠిన చర్యలు తీసుకొని వారి ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి హోటల్ సీజ్ చేయడం జరుగుతుందిని తెలిపారు. ప్రతి ఇంటివారు రెండు డస్ట్ బిన్స్ పెట్టుకొని తడి పొడి వ్యర్థలను వేరుచేసి నిలువవుంచి మునిసిపల్ వాహనాలకు అందివ్వాలని అలాకాక రోడ్లపై పబ్లిక్ స్థలల్లో వ్యర్థాలు పారావేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని మన తిరుపతి ని పరిశుభ్రంగా ఉంచడంలో అందరు నగర పాలక సంస్థకు సహకరించాలని కమీషనర్ తెలిపారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హైటెక్ భద్రత

## -తొలిసారిగా సరికొత్త టెక్నాలజీ వినియోగం



తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి: ఏడు కొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. లక్షల మంది భక్తులు మాఢవీదుల్లో ఉన్నా సమాచారం లోపం రాకుండా తొలిసారిగా జియో నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీ గ్యాలరీల్లో రద్దీని అంచనా వేసేందుకు 200 ఏఐ ఆధారిత కెమెరాలు, 5,300 మంది సిబ్బంది, 3 వేల కెమెరాలతో నిరంతర నిఘా ఉంచనున్నారు. ఎక్కడా ఎలాంటి తోపులాటలు లేకుండా నివారణకు దశల వారీగా ప్రత్యేక ఎగ్జిట్ ప్లాన్ అమలుచేస్తున్నారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఈసారి భద్రత విషయంలో టిటిడి అధికారులు సాంకేతికతకు పెద్దపీట వేశారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రించడం, అత్యవసర సమయాల్లో కమ్యూ నికేషన్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడటం లక్ష ్యంగా అధునాతన టెక్నాలజీలను ప్రవేశపెడుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలు, నెట్‌వర్క్ స్లైసింగ్ వంటి టెక్నాలజీలతో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తోంది.

**తొలిసారిగా నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీ :**

గరుడ సేవ వంటి ప్రధాన ఘట్టాల సమయంలో మాడ వీధులకు సుమారు 3.5 లక్షల మంది భక్తులు వస్తారని టిటిడి అంచనా వేస్తోంది. దీనిని అధిగమించేందుకు జియోతో కలిసి ప్రయోగాత్మకంగా టెక్నాలజీని అమలు చేస్తోంది. దీని కింద 30 అధునాతన కమ్యూనికేషన్ పరికరాలను ఏర్పాటు చేశారు. సాధారణ సిగ్నల్స్ జామ్ అయినా, ఈ పరికరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానమై పనిచేస్తాయి. 11 కీలక సబ్‌కంట్రోల్ పాయింట్ల వద్ద ఉన్నతాధికారులకు వీటిని అందించనున్నారు.

**రద్దీని అంచనా వేయనున్న ఏఐ కెమెరాలు:**

గ్యాలరీల్లో భక్తుల రద్దీని ఖచ్చితంగా అంచనా వేసేందుకు ఈసారి తొలిసారిగా ఏఐ, సాఫ్ట్‌వేర్ ఆధారిత హెడ్ కౌంటింగ్ కెమెరాలను వినియోగిస్తున్నారు. ఇందుకోసం దాదాపు 200 కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్యాలరీలను గ్రిడ్లుగా విభజించి, ప్రతి గ్రిడ్‌లో ఉన్న భక్తుల సంఖ్యను ఈ కెమెరాలు రియల్ టైంలో లెక్కిస్తాయి. ఏదైనా గ్యాలరీ సామర్థ్యానికి మించి నిండిపోతే, వెంటనే అప్రమత్తమై భక్తులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించేందుకు ఇది దోహదపడుతుంది. ఏ మాడ వీధిలో ఉన్న భక్తులు అదే దిశలో బయటకు వెళ్లేలా మార్గాలను నిర్దేశించారు.

దక్షి ణ మాడ వీధిలోని భక్తుల కోసం ఎస్ 3 గేట్ వద్ద ప్రత్యేక ర్యాంప్ ఏర్పాటు చేశారు. సుమారు 3వేల సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. అలిపిరి టోల్‌గేట్, నడక మార్గాల వద్ద ఫేషియల్ రికగ్నిషన్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను అమర్చారు. విజిలెన్స్, పోలీసు సిబ్బంది కలిపి 5,300 మందితో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నారు. తిరుమలలో ఆరువేల వాహనాలకు మాత్రమే పార్కింగ్ సౌకర్యం ఉండటంతో ఆ పరిమితి దాటితే తిరుపతిలోని ఏడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలకు వాహనాలను మళ్లిస్తారు.









కాణిపాకంలో ఏర్పాటు చేసిన ప్లైవుడ్ స్వాగత ఆర్చిలు - ధ్వజస్థంభం పందిరి కొయ్యను ప్రతిష్టిస్తున్న ఈఓ పెంచల కిషోర్ - బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసులు - ప్రభాతవార్త, కాణిపాకం

## సుఖ సంతోషాలతో ముందడుగు

**- ప్రజలకు కలెక్టర్ సుమిత్‌కుమార్ వినాయకచవితి శుభాకాంక్షలు**




చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, అభివృద్ధితో ముందుడుగు వేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వినాయకచవితి పురస్కరించుకుని కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని కోరారు.

## విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలి

**- ప్రజలకు ఎస్పీ తుషార్ డూడి వినాయకచవితి శుభాకాంక్షలు**



చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: విఘ్నేశ్వరుడి కృపతో ప్రజల జీవితాల్లో అన్ని విఘ్నాలు తొలగిపోయి, విజయాలు, సంతోషాలు సంవృద్ధిగా చేకూరాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడి అన్నారు. వినాయకచవితి పురస్కరించుకుని ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలకు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. వినాయకచవితి సామరస్యానికి, ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని, వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## తిరుపతి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పి సుబ్బారాయుడు**



తిరుపతి క్రైం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి, మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలుకలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. వినాయక చవితి వేడు కలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలను ప్రశాంతంగా, ఆనందోత్సాహాలతో, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, కోసం పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## రూ.1.25 కోట్లతో అత్యాధునిక ల్యాబ్ ప్రారంభం

**-పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు -ఎమ్మెల్యే అమరనాథరెడ్డి**



పలమనేరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.1.25 కోట్లతో అత్యాధునిక పరికరాల ల్యాబ్‌ను ఆదివారం ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్, ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ప్రారంభించారు. కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి జెసినడ్డా ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించాల్సి వుంది. ఐతే అనివార్య కారణాలతో ఎంపి, ఎమ్మెల్యేలు స్వయంగా వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇందులో భాగంగా ఐపి హెచ్ఎల్ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి ఇటు తమిళనాడు, కర్నాటక సరిహద్దులో వుండడంతో రోజూ ఎంతో మంది వైద్యం కోసం వస్తుంటారని వివరించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతుండడంతో క్షతగాత్రులు అత్యవసర వైద్యం ఆసుపత్రిలో చేరుతుంటారని వివరించారు. వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్యం అందించి రోగులకు సేవ చేయాలని కోరారు. మున్సిపల్ కమీషనర్ లోకేష్‌వర్మ, వైద్యాధికారి మమతారాణి, తెలుగుదేశం నాయకులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**ఎస్వీబిసి ఛైర్మన్ శ్రీధర్‌వర్మతో**

## సంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్ భేటీ



తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి: ఎస్వీబిసి ఛైర్మన్ బి.శ్రీధర్‌వర్మను ఆదివారం సాయంత్రం సంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇద్దరూ భక్తి సంగీత సిరీస్‌లు, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఎస్వీబిసి ద్వారా ప్రసారం చేయడానికి అవకాశాలను పరిశీలించారు. తిరుపతిలోని ఎస్వీబిసి కార్యాలయంలో శ్రీధర్ వర్మను కలిసి భక్తి సంగీత ప్రాజెక్టుల గురించి వివరించారు.

## శ్రీవారికి తొమ్మిది గొడుగులు సమర్పణ



తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి: తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా తిరునింద్రపూరుకు చెందిన భాష్యకార కైంకర్య ట్రస్ట్ ఆదివారం తొమ్మిది గొడుగులను సమర్పించారు. ట్రస్ట్ అధ్యక్షుడు వెంపటి మాధవ నాయుడు, ఫౌండర్ ట్రస్టీ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో తెచ్చిన గొడుగులను ఆలయ డిప్యూటీ ఈఓ భాస్కర్, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరికి అందజేశారు.



శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అలిపిరి వద్ద ఏర్పాట్లును పరిశీలిస్తున్న టిటిడి అధికారులు

- ప్రభాతవార్త, తిరుపతి







తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్తు దేవుళ్ళు.

-ప్రభాతవార్త తిరుమల

14 CTR 5:14 CTR 5.qxd 9/13/2026 11:06 PM Page 1



# తిరుపతి డివిజన్

# గురువుల సేవలకు వందనం

**-ఎమ్మెల్యే పులివర్తి నాని**
**- శిల్పారామంలో 1500 మంది ఉపాధ్యాయుల ఘన సన్మానం**



తిరుపతి రూరల్ , సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

గురువు విద్యార్థి జీవితానికే కాదు.. సమాజానికే మార్గదర్శి అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం గురువులను గౌరవిస్తూ గురుపూజోత్సవాన్ని నిర్వహించడం తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి శిల్పారామంలో ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. నియోజకవర్గ నలుమూలల నుంచి విచ్చేసిన సుమారు 1500 మంది ఉపాధ్యాయులను ఆయన పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు లను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ సమాజానికి విలువైన పౌరులను తీర్చిదిద్దే గురువుల సేవలు అమూల్యమని అన్నారు. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని, దేశ భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు తగిన గౌరవం దక్కేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గురువులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సత్కరించడం పులివర్తి నాని ప్రత్యేకత అని కొనియాడారు. తన కుటుంబం కన్నా గురువులను ప్రాధాన్యంగా భావిస్తూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్యే పులివర్తి నాని తన తల్లి స్వర్గీయ పులివర్తి లక్ష్మీభారతి స్మారకంగా విద్యార్థులకు ఉపయోగపడే " పొడుపు కథల పద్య రత్నావళి ద్విశతకం" పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమను గౌరవించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం తమకు మరువలేని అనుభూతిని కలిగించిందన్నారు.

## చిట్టిచేతులతో మట్టి వినాయకుడు



తిరుపతి,సెప్టెంబర్ 13ప్రభాతవార్త:

వినాయకచవితి పర్వదినం సందర్భంగా మట్టివినాయకుడినే పూజించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ చిన్నారుల చిట్టిచేతులతో తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ మట్టితో తయారుచేసే వినాయకవిగ్రహాలను ప్రోత్సహించారు. వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్ర పుష్కరిణి ప్రాంగణంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విగ్రహాలు తయారుచేసేలా చూశారు. వినాయక విగ్రహాలను పరిశీలించి అభినందించి ప్రోత్సాహక సర్టిఫికేట్ తో పాటు మొక్కను బహుమతిగా వినాయక మహోత్సవ కమిటీ అందించింది. "పార్వతీపుత్ర పర్యావరణ మిత్ర" కార్యక్రమాన్ని చిన్నారుల చేత మట్టి విగ్రహాలు తయారుచేసి అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు .ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, హేమ కిరణ్, కరాటే శ్రీనివాస్, డిపి ఆనంద్, కళ్యాణ్, నాగార్జున రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

## డి ఎస్ సి పై జగన్ అసత్య ఆరోపణలు : మాజీ ఎమ్ఎల్ సి గౌనివారి

శాంతిపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త.



కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పారదర్శకంగా డిఎస్సిని నిర్వహిస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం తగదని మాజీ శాసనమండలి సభ్యులు గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే ప్రజలు బుద్ధి చెప్పే సమయం దగ్గరలో ఉందన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువత దశాబ్దాల కలను నిరంతర నిబద్ధతతో సాకారం చేస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఖిమెగా డీఎస్సీఖి నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం రికార్డు స్థాయిలో 16,000కు పైగా ఉపాధ్యాయ పోస్టులను వేగవంతంగా భర్తీ చేసి, వేలాది మంది నిరుద్యోగుల ఇళ్లలో వెలుగులు నింపారన్నారు. "డీఎస్సీ అంటేనే తెలుగుదేశం. టీడీపీ పాలనలోనే నిరుద్యోగులకు నిజమైన న్యాయం" అనే నానుడిని నిజం చేస్తూ, రాజకీయాలకు అతీతంగా కేవలం ప్రతిభ ఆధారంగానే నియామకాలు పూర్తి చేసి లోకేష్ తన ప్రజా సంక్షేమ దృక్పథాన్ని, పాలనా సమర్థతను చాటుకున్నారన్నారు.మరోవైపు, పారదర్శకంగా జరిగిన ఈ మెగా నియామకాలపై అబద్ధాలు, అసత్య ఆరోపణలతో బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్న వైసీపీ తప్పుడు ప్రచారాలను నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులే గట్టిగా తిప్పికొడుతున్నారని అయినా వైసీపీకి బుద్ధి రాలేదు అన్నారు. తాము స్వచ్ఛమైన ప్రతిభతో, రాత్రింబవళ్లు కష్టపడి ఉద్యోగాలు సాధించామని, కనీసం ఒక్క రూపాయి కూడా లంచం లేకుండా ఉద్యోగ పత్రాలు అందుకున్నామని స్పష్టం చేస్తూ ఉపాధ్యాయులంతా ఖిఆత్మగౌరవ ర్యాలీలుఖి చేపడుతున్నారన్నారు. తమ కష్టాన్ని, నియామక ప్రక్రియ పవిత్రతను శంకించేలా మాట్లాడుతున్న వైసిపి నాయకులకు విద్యార్థుల ముందే గుణపాఠం చెబుతామని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకే లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుతూ నూతన ఉపాధ్యాయ లోకం స్పష్టం చేస్తోందన్నారు.రాష్ట్ర భవిష్యత్తు నీటి భద్రతపైనే ఆధారపడి ఉందన్న దృఢ సంకల్పంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖిజలధారజలహారతిఖి కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. నీటి సంరక్షణ ద్వారానే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని నమ్మే సీఎం, ఈ ప్రాజెక్టును కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక శక్తివంతమైన ప్రజా ఉద్యమంగా మలచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారన్నారు.

## శివయ్య సేవలో ఉప లోకాయుక్త

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాష్ట్ర ఉపలోకాయుక్త పి.రజని కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బికె వవెంకటేశులు,ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల ఆలయంలో నిర్వహించే మహిమాన్విత పూజలను జరిపించుకున్న వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు.మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండతులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఇఓ వెంకటేశులు స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు. ఏర్పాట్లును ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి పర్యవేక్షించారు

## వినాయక విగ్రహాల పంపిణి

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

వెంకటగిరి స్వామి వివేకానంద యువసైన్యం సారధ్యంలో ఆదివారం వినాయక విగ్రహాలను పంపిణి చేసారు. ఆదివారం మదర్ అకాడమి పాఠశాల ఆవరణలో వినాయక ప్రతిమలను అందించారు.ఈ సందర్భంగా సుమారు పాతికేళ్ళుగా శ్రీకాళహస్తి లోని వినాయక చారిటబుల్ ట్రస్టు సారథ్యం లో నిర్వాహకులు సురేంద్రకుమార్‌రెడ్డి సారథ్యంలో వందలాది మందికి వినాయక విగ్రహాలను అందిస్తూ గ్రామాల్లో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం అని ప్రశంసిస్తూ సత్కరించారు.ఈ సందర్భంగా సురేంద్రకుమార్‌రెడ్డి వినాయక ప్రతిమలను అందించటం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమాల్లో పిపి కేజీ ప్రకృతి కుమార్, హైకోర్టు న్యాయవాది తోటపవన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో

**శ్రీనివాస కల్యాణం విజయవంతం**

తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:



శ్రీవారి ఆశీస్సులతోనే చిత్తూరులో నిర్వహించిన శ్రీనివాస కల్యాణం విజయవంతమైందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. స్వామిదర్శనం చేసుకోవడం మనసు ఆనందంగా ఉందని అన్నారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## రేపు డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి

తిరుపతి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం 15వతేదీ ఉదయం 10 గంటల నుండి నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు "డయల్ యువర్ సిఎండి" కార్యక్రమాన్ని ఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661 నంబర్‌కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదల్చిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

## రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్‌లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ఉమ్మడి చిత్తూరుజిల్లాకు చెందిన క్రీడాకారులు తమ ప్రతిభను చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. వారిని ఆదివారం సత్కరించారు.ఈ నెల 11 నుంచి 13 వరకు మార్కాపురం పట్టణంలో జరిగిన జాతీయ 11వ ఆంధ్ర రాష్ట్ర అం తర్ జిల్లాల సబ్‌జూనియర్ క్రీడా పోటీలలో ఉమ్మడి చిత్తూరుజిల్లా నుంచి పాల్గొన్న జట్టు ప్రధమ స్థానం సాధించారు. జాతీయ పోటీలకు శ్రీకాళహస్తికి చెందిన క్రీడాకారులు కె.దర్శన్, ఎం.హేమంత్‌లు జాతీయ జట్టుకు ఎంపికైన సందర్భంగా శ్రీకాళహస్తి బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు,క్రీడాకారులు విజేతలను అభినందించారు.

## బీమవరంలో ఉచిత వినాయక విగ్రహాలు

శ్రీకాళహస్తి రూరల్,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం భీమవరం గ్రామంలో ఓ సామాజిక వేత్త చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సుమారు 500 వినాయక ప్రతిమలను ఉచితంగా అందించారు. గ్రామానికి చెందిన చెరుకూరు విక్రమ్ నాయుడు వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో సందడి చోటు చేసుకోటానికి అంతేకాక పండగల ప్రధాన్యతను తెలియజేయటానికి వినాయక విగ్రహాలను అందించినట్లు తెలిపారు.సేవాధృక్పథంతో పదేళ్ళుగా తాను వినాయక ప్రతిమలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.ఉమ్మడి చిత్తూరు, పొరుగున ఉన్న నెల్లూరుజిల్లాలోని పలు గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా వినాయక చవితి జరుపుకునే కమిటీల నిర్వాహకులకు ప్రతిమలను అందిస్తున్నామని వివరించారు. గ్రామాల్లో చవితి సంబరాలు జరుపుకునే కమిటిలకు ఉచితంగా వినాయక ప్రతిమలను అందిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విక్రమ్ నాయుడు తెలిపారు.

# ఓ బొజ్జగణపయ్య..నీ బంటు నేనయ్య..

**- శ్రీకాళహస్తిలో చవితి సందడి**







శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

హిందువులకు మొదటి పండగ వినాయక చవితి. సాధారణంగా గ్రామాల్లో 'పిళ్ళారి చవితి పండగల్ని పిల్చుకొని వస్తుంది. ఉగాది ఊడ్చుకొని పోతుందని' చెబుతారు. ఈ ఏడాది సోమవారం వినాయక చవితి జరుపుకోబోతున్నారు. గ్రామాల్లో పండగంటే వారం ముందు నుంచి సందడి చోటు చేసుకుంది. ఈ ఏడాది వర్షాభావంతో ప్రజల్లో అభద్రతాభావం చోటు చేసుకుంది. పండగ నిర్వహణలో నిరాశ చోటు చేసుకుంది. అయితే వ్యాపారులు మాత్రం ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆదివారం సాయంత్రం వ్యాపారాలు ఓ మోస్తరుగా సాగాయి. పట్టణంలోని చెన్నైరోడ్డులోని ధర్మరాజులగుడి ప్రాంగణం లోను, మిట్టకండ్రిగ, హౌసింగ్‌బోర్డు కాలనీల్లో భారీ వినాయక విగ్రహాలు అమ్మకాలు సాగాయి. వీటిని కొనుగోలు దారులు క్రేన్‌ల సాయంతో ట్రాక్టర్లో ఉంచి తీసుకెళ్ళడం కనిపించింది. జై భోళో..గణేష్ మహారాజ్‌కీ..జై అంటూ చిన్నా..పెద్దా.. తేడా లేకుండా తలకు రిబ్బన్లు కట్టుకుని సందడిచేయడం కనిపించింది. కాగా చవితి పండుగ సందర్భంగా పట్టణంలోపూల ధరలకు రెక్కలొచ్చాయి. భక్తిశ్రద్ధలతో వినాయకచవితి పండుగను నిర్వహించుకునేందుకు పోలీసుల ఆంక్షలను పాటిస్తూ సహకరించాలని, వేదికల వద్ద డిజెలు వద్దని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని కోరారు.

**వ్యాపారాల సందడిః-**

వినాయక చవితి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సిద్ధంచేశారు. పట్టణంలోని పెండ్లిమండపం, బేరివారి మండపం వద్ద ప్రత్యేక వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. కుమారస్వామి కొండ వద్ద గల మండపంలో శయన గణపతిని ఏర్పాటు చేసారు. భారీ ఎత్తున విద్యుత్ దీపాల కాంతితో దేదీప్యమానంగా అలంకరించారు. కాగా గాంధీవీధి వినాయక ఆలయం నిర్వాహకులు సుమారు అరకిలోమీటర్ విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు. బాబుఅగ్రహారం, పాతబస్టాండు, పానగల్‌లోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల వద్ద ప్రత్యేక దుకాణాలు వ్యాపారులు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేశారు. వినాయకచవితి పూజలకు కావాల్సిన పత్రితో పాటు, పూజా కార్యక్రమాలకు వినియోగించే వాటిని విక్రయించారు. దీంతో ఈ ప్రాంతాల్లో సందడినెలకొంది. పోలీసులు ముందస్తు చర్యలుగా ట్రాఫిక్‌ను బైపాస్‌మీదుగా మళ్ళించారు.

**నేడు నవసంధి వినాయకులకు సారె సమర్పణ**

వినాయక చవితి సందర్భంగా సోమవారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి పట్టణంలోని నవసంధి వినాయకులకు సారె అందించుటకు చర్యలు తీసుకున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు ఆదివారం తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో నగర నిర్మాణం సందర్భంగా నవసంధి వినాయకుల్ని వాస్తు ప్రకారం ఏర్పాటు చేశారు. ఈ ఆలయాల్ని ఇటీవల చక్కగా గుడుల్ని నిర్మించారు. వినాయక చవితి సందర్భంగా భారీ ఎత్తున ఉత్సవాల్ని నిర్వహించటం ఆనవాయితి. దేవస్థానం వినాయక చవితి సందర్భంగా భారీ ఎత్తున సంప్రదాయాన్ని భావి తరాలకు తెలిసే విధంగా నిర్వహించబడుతుందన్నారు. నవసంధి వినాయకులతో పాటు పాతాళ వినాయకుడు, జల వినాయకుడు సారె ఇవ్వబడు తుందన్నారు. ఆలయంలోని ఆకాశ వినాయకునికి ఉదయం 9 గంటలకు సంకల్పం, అభిషేకం,హోమాలు నిర్వహించబడుతుదన్నారు.సారెను శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వవెంకట సుధీర్‌రెడ్డి, ఆలయచైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్‌లు అందిస్తారని తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 3గంట లకు మూసిక వాహనంపై వినాయక స్వామి ఊరేగింపు జరుగుతుందని తెలిపారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ లో భాగస్వాములు అవ్వండి

**: కమిషనర్ జయకృష్ణ... ..ప్రకాశం పార్క్ వాకర్స్‌కు బెస్ట్ క్లబ్ అవార్డు...**



తిరుపతి కార్పొరేషన్, ,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లో స్థాపనలో ప్రజలందరూ భాగస్వాములై ఆనందక రమైన జీవితం గడపాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జ యకృష్ణ తెలిపారు. తిరుపతి ప్రకాశం పార్క్‌వాకర్స్ అసోసి యేషన్‌కు వచ్చిన బెస్ట్ క్లబ్ అవార్డును ఆదివారం కమి షనర్ ఎం.జయకృష్ణ తన చేతుల మీదుగా అందజేశారు. పార్కులో ఎదు ర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వాకర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవా కార్యక్ర మాలను కమిషనర్ అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను ఇతర ప్రాంతాల్లోనూ విస్తరించాలని ఆకాంక్షి ంచారు. చిన్నచిన్న సమస్యలను సమిష్టి కృషితో పరిష్కరించుకోవాల ని సూచించారు. వాకింగ్, యోగా వంటి కార్యక్రమాలు ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన ఆంధ్రప్రదేశ్‌కు పార్కులు, రిక్రియేషన్ ప్రదేశాలు అవసరమని తెలిపారు. పిల్లలను కూడా ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తే చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడుతుందని చెప్పారు. తాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, వాకర్స్ మరిన్ని సేవలు చేసి మరిన్ని అవార్డులు సాధించాలని కమిషనర్ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.రమణ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్, వెంకట రెడ్డి, జగన్నాదం, లక్ష్మీ ్రపతి, పాల్గొన్నారు